సాక్షి పశ్చిమగోదావరి

బుధవారం । 15 । నవంబర్ । 2023



మళ్లీ జగనే రావాలి

పారదర్శకంగా సంక్షేమం అందాలంటే మళ్లీ ముఖ్యమంత్రిగా జగన్‌మోహన్‌రెడ్డి మాత్రమే రావాలని 'వై ఏపీ నీడ్స్ జగన్' కార్యక్రమాల్లో ప్రజాప్రతినిధులు అన్నారు. 8లో ▸



ఎకో సెన్సిటివ్ జోన్ తగ్గించాలి

కొల్లేరు చుట్టూ ఎకో సెన్సిటివ్ జోన్ పరిధిని తగ్గించాలని కొల్లేరు గ్రామాల పెద్దలు కోరారు. ఏలూరులో ఎకో సెన్సిటివ్ జోన్‌పై అవగాహన సదస్సు నిర్వహించారు. 8లో ▸



గంజాయి సీజ్.. అరెస్టు

చింతలపూడి మండలం లింగగూడెం చెక్‌పోస్టు వద్ద గంజాయి రవాణా చేస్తున్న ముగ్గురిని అదుపులోకి తీసుకుని 8.5 కిలోల గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. 8లో ▸

న్యూస్‌రీల్

బాలికల అభ్యున్నతికి కృషిచేద్దాం



పోస్టర్లను ఆవిష్కరిస్తున్న కలెక్టరు ప్రశాంతి

భీమవరం(ప్రకాశం చౌక్): బేటీ బచావో బేటీ పడావో కార్యక్రమాన్ని ప్రజల్లోకి విస్తృతంగా తీసుకు వెళ్ళి బాలికల అభ్యున్నతికి అందరూ ఐక్యంగా కృషి చేయాలని కలెక్టరు పి.ప్రశాంతి అన్నారు. మంగళవారం స్థానిక ఏఎస్ఆర్ నగర్ అల్లూరి సీతారామరాజు కళా కేంద్రంలో బేటీ బచావో బేటీ పడావో వర్క్ షాప్‌లో కలెక్టరు పి.ప్రశాంతి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ నేడు ఆడపిల్లలను పుట్టనిద్దాం, ఆడపిల్లలను రక్షిద్దాం, ఆడపిల్లను చదివిద్దాం అనే సందేశాన్ని ఆచరించి, సమాజానికి అందరికీ తెలిసేలా చేసినప్పుడే మార్పు ఉంటుందన్నారు. నెలసరి పరిశుభ్రతపై ప్రతి బాలికలకు అవగాహన కల్పించాలన్నారు. ఎక్కడా బాల్య వివాహాల కేసు నమోదు కాకూడదన్నారు. బడిఈడు పిల్లలు బడిలోలే ఉండాలన్నారు. ముందుగా కలెక్టరు జ్యోతి ప్రజ్వలన చేసి వర్క్‌షాప్ ను ప్రారంభించారు. బాలికల సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. ఆడపిల్లను రక్షిద్దాం ఆడపిల్లను చదివిద్దాం పోస్టర్లను కలెక్టరు ఆవిష్కరించారు. సమావేశంలో జిల్లా విద్యాశాఖ అధికారి ఆర్.వెంకట రమణ, ఐసీడీఎస్ పీడీ బి.సుజాత రాణి, డీసీపీఓ అధికారి డాక్టర్ సీహెచ్ సూర్య చక్ర వేణి తదితరులు పాల్గొన్నారు.

లబ్ధిదారులకు భూ హక్కు పత్రాలు



అధికారులతో మాట్లాడుతున్న జాయింటు కలెక్టరు ఎస్.రామ్ సుందర్ రెడ్డి

భీమవరం(ప్రకాశం చౌక్): అసైన్డ్ భూముల లబ్ధిదారులకు భూ హక్కు పత్రాలు అందించేందుకు సిద్ధం చేయాలని సంబంధిత అధికారులకు జిల్లా జాయింటు కలెక్టరు ఎస్.రామ్ సుందర్ రెడ్డి ఆదేశించారు. మంగళవారం జిల్లా జాయింటు కలెక్టరు చాంబర్‌లో 9 అంశాలపై సంబంధిత అధికారులతో జాయింటు కలెక్టరు ఎస్.రామ్ సుందర్ రెడ్డి సమీక్షించారు. లంకా లాండ్స్, ఫ్రీ హోల్డ్ రైట్స్, ఇనాం భూములు, షెడ్యూల్ క్యాస్ట్ ఏరియాలో బరియల్ గ్రాండ్స్, కమ్యూనిటీ హాల్స్, ఎస్సీ కార్పొరేషన్ భూములు, స్వమిత్వ, రీ సర్వే ఫేజ్-2, ఎన్‌పీఐ హౌస్ సైట్స్ తదితర 9 అంశాలపై ఆయన సమీక్షించారు. ఈ సందర్భంగా జాయింటు కలెక్టరు మాట్లాడుతూ జిల్లాలో లంక భూములు ఆచంట, పెనుగొండ, యలమంచిలి మండలాలు 823 ఎకరాలు 1,181 మంది లబ్ధిదారులకు అందించేందుకు అన్ని చర్యలు తీసుకున్నామన్నారు. సమావేశంలో డిప్యూటీ ట్రైనీ కలెక్టరు కానాల సంగీత్ మాధుర్, జిల్లా సర్వే అధికారి కె.జాషువా, కలెక్టరు కార్యాలయం సూపరింటెండెంట్ ప్రసాదు, కలెక్టరేటు ల్యాండు సూపరింటెండెంట్ సీహెచ్ రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

టిడ్కో ఇళ్ల వద్ద సమావేశాలకు అనుమతి లేదు

పాలకొల్లు సెంట్రల్: పట్టణ శివారు ప్రాంతం పెంకుళ్లపాడు వద్ద ఉన్న టిడ్కో గృహాల వద్ద జరప తలపెట్టిన రెండు పార్టీల సమావేశాలకు అనుమతులు లేవని పట్టణ సీఐ ధారావతు రాంబాబు తెలిపారు. మంగళవారం పట్టణ పోలీస్ స్టేషన్‌లో విలేకర్ల సమావేశంలో మాట్లాడుతూ వైఎస్సార్‌సీపీ చలో టిడ్కో హౌసెస్, వాస్తవాల వద్దన కార్యక్రమం, టీడీపీ ఆధ్వర్యంలో వంటా వార్పు కార్యక్రమాలు నిర్వహించాలని నిర్ణయించారని.. రెండు పార్టీల నాయకులు ఒకే రోజు ఒకే ప్రాంతంలో కార్యక్రమాలు నిర్వహించడం వల్ల శాంతిభద్రతల సమస్య తలెత్తే అవకాశం ఉందని ఇరు పార్టీల నాయకులకు సూచించామన్నారు. నేటి సమావేశాలకు అనుమతి లేదన్నారు.

దిశ యాప్ డౌన్‌లోడ్‌తో డిస్కౌంట్లు

ఏలూరు టౌన్: ఏలూరు నగరంలో దిశ పోలీసులు మహిళలకు వినూత్నమైన రీతిలో బంపర్ ఆఫర్ ప్రకటించారు. ఏలూరు జిల్లా ఎస్పీ డీ.మేరీ ప్రశాంతి ఆధ్వర్యంలో దిశ డీఎస్పీ నున్న మురళీకృష్ణ సరికొత్త ప్రయోగాన్ని చేపట్టారు. దిశ యాప్ డౌన్‌లోడ్ చేసుకుంటే దుస్తులపై డిస్కౌంట్ ఇచ్చేలా ఈ ఆలోచనకు శ్రీకారం చుట్టారు. వన్‌టౌన్‌లోని చందన బ్రదర్స్ షోరూమ్‌లో 10 శాతం, ఏలూరు కొత్త బస్టాండ్ సీఎంఆర్ షాపింగ్ మాల్‌లో 10 శాతం, ఏలూరు ఆర్‌ఆర్‌పేటలో జీవీ మాల్‌లో 5 శాతం, ఏలూరు పత్తేబాద డీమార్ట్ పక్కన సౌత్ ఇండియా షాపింగ్ మాల్‌లో 5శాతం మేర డిస్కౌంట్ ఇస్తారు.

కార్తీక శోభ

ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా కార్తీక మాసోత్సవాలు ఘనంగా ప్రారంభమయ్యాయి. తెల్లవారుజామునుంచే శివాలయాల్లో శివుడికి అభిషేకాలు, ప్రత్యేక పూజలు నిర్వహించారు. మహిళలు కాలువ స్నానాలు ఆచరించి కార్తీక దీపాలు వెలిగించారు. భీమవరం ఉమా సోమేశ్వర జనార్దన స్వామి ఆలయం, పాలకొల్లు క్షీరా రామలింగేశ్వర ఆలయం, జుత్తిగ సోమేశ్వరస్వామి ఆలయం, పట్టిసం వీరేశ్వరస్వామి ఆలయాల్లో మహాన్యాసపూర్వక రుద్రాభిషేకాలు నిర్వహించారు. ఉదయం నుంచి భక్తులు స్వామిని దర్శించుకునేందుకు శివాలయాలకు పోటెత్తారు.

- సాక్షి నెట్‌వర్క్



పెనుమంట్ర: జుత్తిగ సోమేశ్వరస్వామి ఆలయంలో స్వామికి అభిషేకాలు నిర్వహిస్తున్న అర్చకులు



భీమవరం(ప్రకాశం చౌక్): భీమవరంలో ఉమాసోమేశ్వర స్వామికి అభిషేకాలు



ఏలూరు(ఆర్ఆర్‌పేట): ఏలూరు శివాలయంలో భక్తుల పూజలు



పాలకొల్లు సెంట్రల్: క్షీరారామలింగేశ్వరస్వామికి క్షీరాభిషేకం చేస్తున్న అర్చకులు

నిమ్మల చిల్లర వేషాలు

- టిడ్కో గృహాలపై అసత్య ప్రచారం
- 2017లో లబ్ధిదారులను దోచుకున్న టీడీపీ
- చేసిన తప్పు ప్రస్తుత ప్రభుత్వంపై వేసేందుకు ఎత్తుగడ
- 666 మందికి ఉచితంగా ఇళ్లు ఇచ్చిన జగన్ సర్కారు





పచ్చ పత్రంలో ఏముందో లబ్ధిదారులకు వివరిస్తున్న వైఎస్సార్‌సీపీ నియోజకవర్గ ఇన్‌చార్జి గుడాల గోపి, పాలకొల్లు టిడ్కో గృహాల సముదాయం

సాక్షి ప్రతినిధి, ఏలూరు: స్వలాభం కోసం దిగజారి మాట్లాడటం.. ఒకే అబద్ధాన్ని వందసార్లు చెప్పి నిజమని నమ్మించడం... పాలకొల్లు ఎమ్మెల్యే నిమ్మల రామానాయుడుకు వెన్నతో పెట్టిన విద్య. నానాయాగి చేసి చిల్లరవేషాలు వేయడం ఆయన స్టైల్. గత నాలుగున్నరేళ్లుగా మాయమాటలతో పాలకొల్లు ప్రజలను వంచించి నమ్మించడానికి అనేక పాట్లు పడ్డారు. తాజాగా టిడ్కో ఇళ్ల రుణభారం అంటూ సరికొత్త షోకు శ్రీకారం చుట్టారు. సీన్ రివర్స్ అవుతుండటంతో వంటావార్పు అంటూ మరో డ్రామాకు తెర తీశారు. 2017లో తెలుగుదేశం హయాంలో పాలకొల్లు టిడ్కో ఇళ్లకు సంబంధించి చేసిన తప్పిదాలు నేడు ప్రజలకు ఇబ్బందిగా మారితే అది వైఎస్సార్‌సీపీ ప్రభుత్వంపై నెట్టేందుకు ప్రయత్నిస్తున్నారు.

చదరపు అడుగుకు రూ.2150కి కట్టబెట్టారు

పాలకొల్లులో పేద ప్రజలకు ఇళ్లు ఇవ్వాలన్న సంకల్పానికి శ్రీకారం చుట్టిన వ్యక్తి దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి. ఆయన హయాంలో పెంకుళ్లపాడులో 52 ఎకరాలు, రామయ్య హాలులో 12 ఎకరాలు, పెదగరువులో 6 ఎకరాలు మొత్తం 70 ఎకరాల భూమిని కొనుగోలు చేసి అర్హులకు సెంటున్నర ఇవ్వాలని నిర్ణయించారు. భూ పంపిణీకి అవసరమైన లాంఛనాలు పూర్తి చేశాక ఆయన మరణించడంతో అది నిలిచిపోయింది. 2014లో టీడీపీ అధికారంలోకి వచ్చాక ప్రధానమంత్రి ఆవాస్ యోజన ద్వారా జీప్లస్-3 నిర్మాణాలు చేసి ఇవ్వాలని నిర్ణయించారు. పెంకుళ్ళపాడులోని 52 ఎకరాల్లో 225 బ్లాకుల ద్వారా 6,144 ఇళ్లు నిర్మించేలా ప్రణాళిక సిద్ధం చేశారు. 2017లో హడావుడిగా ఎన్నికల కోసం ప్రారంభించారు. ఏడాదిలో పూర్తి చేస్తామని చెప్పారు. పాలకొల్లులో 2017లో చదరపు అడుగు నిర్మాణానికి రూ. 950 ఖర్చవుతుంటే రామానాయుడి ప్రత్యేక ఆసక్తితో చదరపు అడుగు రూ. 2150 ధరకు కాంట్రాక్టర్‌కు కట్టబెట్టారు. 2019 ఎన్నికల ముందు 90 శాతం పూర్తి చేశామని హడావుడి చేసి ఎల్లో మీడియాలో విస్తృతంగా ప్రచారం చేశారు. పూర్తి కాని ఇళ్ళల్లో హడావుడి గృహప్రవేశాలు చేసి సక్సెస్ అయ్యామని జనాలకు చెప్పే ప్రయత్నం చేశారు. కట్ చేస్తే.. ఒక్కరికి కూడా ఇల్లు ఇవ్వలేదు. 6,144 టిడ్కో ఇళ్ళకు సంబంధించి లబ్ధిదారులకు జిల్లాలో 12 బ్యాంకులు రుణాలు ఇవ్వాలని, 2017 మే 20న జరిగిన బ్యాంకర్ల సమావేశంలో నిర్ణయం తీసుకున్నారు. లబ్ధిదారులు రుణం చెల్లించకపోతే ఫ్లాట్‌ను బ్యాంకులు స్వాధీనం చేసుకునే హక్కును టీడీపీ ఆ మీటింగ్ లోనే బ్యాంకర్లకు కట్టబెట్టింది. లబ్ధిదారుడు మూడు నెలల పాటు వరుసగా రుణం చెల్లించకపోయినా, ఫ్లాట్‌ను బ్యాంకు స్వాధీనం చేసుకునే హక్కును ప్రభుత్వమే కల్పించింది. ఎంపిక చేసిన 12 బ్యాంకుల్లో 11 బ్యాంకులకు 20 ఏళ్ల కాలపరిమితి పెట్టడంతో తక్కువ నెలవారీ వాయిదాలు చెల్లించే వీలుంటుంది. డీసీసీబీ బ్యాంకుకు 7 ఏళ్ళ కాలపరిమితి పెట్టింది అప్పటి చంద్రబాబు ప్రభుత్వమే. దీనికి ఎమ్మెల్యే నిమ్మలే ప్రత్యక్ష సాక్షి.

నిమ్మల అడ్డగోలు వ్యవహారం

టిడ్కో నివాసాల వద్ద ఉన్న లబ్ధిదారుల వద్దకు నిమ్మల రామానాయుడు ఒకటికి నాలుగుసార్లు తిరిగి ఎవరూ రుణాలు చెల్లించవద్దు.. ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ఉచితంగా ఇళ్ళు ఇస్తామని చెప్పారు కదా అందరికీ రుణమాఫీ చేయాలని డిమాండ్‌తో ఉద్యమిద్దామని రాజకీయంగా ఉసిగొల్పి బ్యాంకు వాయిదాలు చెల్లించకుండా చేశారు. దీంతో బ్యాంకర్లు టీడీపీ ప్రభుత్వ హయాంలో చేసుకున్న ఒప్పందం ప్రకారం నోటీసులు పంపడంతో నిమ్మల బ్యాంకుకు వెళ్ళి హడావుడి చేశారు. గృహాలపై మంజూరైన రుణాలన్ని ఎవరికి ఇచ్చారని ప్రజల ముందు బ్యాంకర్లను నిలదీస్తూ మరో డ్రామా కార్యక్రమం నిర్వహించారు. వాస్తవంగా లోనుపై ఎవరైనా ఇల్లు కొనప్పుడు లోన్ మొత్తం నగదు బిల్డర్‌కు వెళుతుంది.

నేడు వంటా- వార్పు.. చలో ర్యాలీ

అవాస్తవాలను వల్లెవేస్తూ ప్రజలను ఉసిగొల్పేలా రామానాయుడు వంటా- వార్పు కార్యక్రమానికి నిరసన కార్యక్రమానికి పిలుపునిచ్చారు. ప్రజలకు వాస్తవాలు తెలియచేసేలా టిడ్కో ఇళ్ళ వద్దకు భారీ ర్యాలీ నిర్వహించి అసలు ఏం జరిగిందో ప్రజలకు వివరించే కార్యక్రమానికి వైఎస్సార్‌సీపీ నియోజకవర్గ ఇన్‌చార్జి గూడాల గోపి శ్రీకారం చుట్టారు.

ఇదీ వాస్తవం

టీడీపీ హయాంలో చదరపు అడుగుకు రూ. 1100 ప్రాజెక్టును వైఎస్సార్‌సీపీ మొదలు పెట్టి పనులు స్పీడుగా పూర్తి చేస్తుంది. ఇప్పటికే 1854 మంది లబ్ధిదారులు గృహప్రవేశాలు చేసి అక్కడే ఉంటున్నారు. జగన్‌మోహన్‌రెడ్డి ఎన్నికల ప్రచారంలో మాట ఇచ్చిన విధంగా సింగిల్ బెడ్‌రూం ఇళ్లన్ని ఒక్క రూపాయికే రిజిస్ట్రేషన్ పూర్తి చేశారు. 666 ఇళ్ళు ఇచ్చిన మాటకు కట్టుబడి లబ్ధిదారులకు ఇచ్చేశారు.

ముఖ్యమంత్రి పర్యటనకు ఏర్పాట్ల పరిశీలన



ఏర్పాట్లను పరిశీలిస్తున్న కలెక్టర్ ప్రసన్న వెంకటేష్, ఎస్పీ దాసరి మేరీ ప్రశాంతి

నూజివీడు: ఈ నెల 17న నూజివీడులో నిర్వహిస్తున్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి పర్యటనకు సంబంధించిన ఏర్పాట్లను మంగళవారం ఎస్పీ డి.మేరీ ప్రశాంతితో కలిసి కలెక్టర్ వై.ప్రసన్న వెంకటేష్ పరిశీలించారు. విస్సన్నపేట రోడ్డులోని మామిడి పరిశోధనస్థానం పక్కనే ఏర్పాటు చేసిన సభాస్థలిని, మైలవరం రోడ్డులో ఏర్పాటు చేసిన హెలిప్యాడ్‌ను పరిశీలించారు. ముఖ్యమంత్రి పర్యటన విజయవంతం చేసేందుకు ఎవరికి విధులు వారు సమర్థవంతంగా నిర్వహించాలని ఆదేశించారు. సభా ప్రాంగణం వద్దకు జనం వచ్చేందుకు వీలుగా పార్కింగ్ ప్రదేశాలను ఏర్పాటు చేయాలని, ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఉండాలని అన్నారు. ముఖ్యమంత్రి కాన్వాయ్ స్టేజీ వద్దకు వచ్చే మార్గాన్ని పరిశీలించారు. మామిడి పరిశోధనస్థానం లోపలి భాగం నుంచి స్టేజీ వద్దకు రావాల్సి ఉన్నందున పరిశోధనస్థానం గోడను కొంత మేరకు తొలగించాలని సూచించారు. స్టేజికి సమీపంలో స్టాల్స్ ఏర్పాటు, బారికేడ్ల ఏర్పాటు తదితర వాటిపై అధికారులకు పలు సూచనలు చేశారు. 20 ఏళ్లుగా ఉన్న అసైన్‌మెంట్ భూములకు హక్కు కల్పించడం, కొత్త అసైన్‌మెంట్ భూములకు ఈ కార్యక్రమంలో పట్టాలు ఇవ్వనున్నారు. సబ్‌కలెక్టర్ ఆదర్శ్ రాజేంద్రన్, ఐటీడీఏ పీఓ ఎం.సూర్యతేజ, అసిస్టెంట్ ట్రైనీ కలెక్టర్ శ్రీపూజ, డీఎస్పీ అశోక్ కుమార్, తహసీల్దారు యల్లారావు పాల్గొన్నారు.

గ్రంథాలయాలను సద్వినియోగం చేసుకోవాలి

మంత్రి కారుమూరి నాగేశ్వరరావు



తణుకు గ్రంథాలయంలో నెహ్రూ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న మంత్రి కారుమూరి

తణుకు టౌన్: విజ్ఞానాన్ని అందించే గ్రంథాలయాలను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి కారుమూరి వెంకట నాగేశ్వరరావు చెప్పారు. మున్సిపల్ షాపింగ్ కాంప్లెక్స్‌లో ఏర్పాటు చేసిన పురుషుల జిల్లా గ్రంథాయాలన్ని మంగళవారం మంత్రి కారుమూరి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రంథాలయాలను అందరూ తమ అవసరాలకు అనుగుణంగా సద్వినియోగం చేసుకోవాలని కోరారు. రాష్ట్రంలో బాలల సంక్షేమానికి ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అనేక విప్లవాత్మక మార్పులు తీసుకొచ్చారని చెప్పారు. విద్యా రంగంలో తీసుకొచ్చిన అనేక సంస్కరణల ఫలితంగా విద్యలో మన రాష్ట్రం గతంలో 15వ స్థానంలో ఉండగా నేడు 3వ స్థానంలో నిలిచిందని తెలిపారు. రాబోయే కాలంలో మన రాష్ట్ర మొదటి స్థానంలో నిలుస్తుందని చెప్పారు. నెహ్రూ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో మాజీ ఏఎంసీ చైర్మన్ చిట్టూరి వెంకట సుబ్బారావు, వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు మంగెన సూర్య, బార్ అసోసియేషన్ అధ్యక్షుడు సూరంపూడి కామేష్ పాల్గొన్నారు.

డ్రంక్ అండ్ డ్రైవ్‌పై ఉక్కుపాదం



జిల్లాలో మద్యం సేవించి వాహనాలు నడిపేవారిని గుర్తించేందుకు తనిఖీలు నిర్వహిస్తున్న పోలీసులు

సాక్షి, భీమవరం: మద్యం తాగి వాహనాలు నడిపే వారికి అడ్డుకట్ట వేసేందుకు జిల్లాలో పకడ్బందీగా తనిఖీలు జరుగుతున్నాయి. డ్రంక్ అండ్ డ్రైవ్ వల్ల ప్రమాదాల్లో ఎంతో మంది ప్రాణాలు కోల్పోతున్నారు. దీంతో ఆయా కుటుంబాలు రోడ్డున పడుతున్నాయి. దీనిని గుర్తించిన పోలీసులు మద్యం తాగి వాహనాలు నడిపేవారిపై ఉక్కుపాదం మోపుతున్నారు. బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించేవారిపైనా కేసులు నమోదుచేసి కోర్టుకు పంపుతున్నారు. ఈ ఏడాది జిల్లాలోని 373 గ్రామపంచాయతీలు, ఆరు మున్సిపాల్టీల్లోని 25 పోలీసుస్టేషన్ల పరిధిలో మద్యం తాగి వాహనాలు నడిపే(డ్రంక్ అండ్ డ్రైవ్) వారిపై 2,679 కేసులు, బహిరంగ ప్రదేశాల్లో మద్యం తాగే(ఓపెన్ డ్రింకింగ్) వారిపై 15,301 కేసులు నమోదుచేశారు.

అవగాహన కార్యక్రమాల నిర్వహణ

జిల్లాలో ప్రజల భద్రత, నేర నియంత్రణలో భాగంగా ప్రతిరోజు విజిబుల్ పోలీసింగ్ విధానాన్ని మరింత కట్టుదిట్టం చేశారు. ఫ్రెండ్లీ పోలీసింగ్ విధానంతో దిశయాప్ డౌన్‌లోడ్ చేసుకునేలా ప్రధాన సెంటర్లలో పోలీసులు ప్రత్యేక డ్రైవ్ నిర్వహిస్తున్నారు. హెల్మెట్ వాడకంపై అవగాహన కల్పిస్తూ జరిమానా విధించకుండా అక్కడికక్కడే హెల్మెట్ కొనుగోలు చేయించేలా చర్యలు చేపట్టారు. బహిరంగ ప్రదేశాల్లో మద్యం తాగడం వల్ల మహిళలు, విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారు. దీనిని దృష్టిలో పెట్టుకుని అన్ని పోలీసుస్టేషన్ల పరిధిలో ప్రతి రోజు రెండు గంటలపాటు డ్రంక్ అండ్ డ్రైవ్, ఓపెన్ డ్రింకింగ్‌పై ప్రత్యేక డ్రైవ్ నిర్వహిస్తున్నారు.

ప్రాణాలకు ముప్పు



మద్యపానం వల్ల అనేక లక్షల జీవితాలు నాశనమవుతున్నాయి. మద్యం మత్తులో డ్రైవింగ్ వల్ల రోడ్డు ప్రమాదాలు జరిగి ఇతరులు ప్రాణాలకు ఆపద వాటిల్లుతుంది. ఇటీవల యువతలో మద్యం సేవించడం ఫ్యాషన్‌గా మారింది. రోడ్డు ప్రమాదాలు అరికట్టడానికి కృషిచేస్తూ డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు నమోదు చేస్తున్నాం. వాహనాలదారుల్లో అవగాహన కల్పిస్తున్నాం.

- యు.రవిప్రకాష్, ఎస్పీ, భీమవరం

క్యాంపుల్లో గుర్తించిన వారికి ఆపరేషన్లు

కలెక్టర్ ప్రశాంతి



వైద్యాధికారులతో మాట్లాడుతున్న కలెక్టర్ ప్రశాంతి

భీమవరం(ప్రకాశం చౌక్): జగనన్న ఆరోగ్య సురక్ష క్యాంపుల ద్వారా గుర్తించిన వారికి నవంబర్ 18 నుంచి ఆపరేషన్లు ప్రారంభించాలని కలెక్టర్ పి.ప్రశాంతి వైద్యాధికారులను ఆదేశించారు. మంగళవారం స్థానిక కలెక్టరేట్ చాంబర్‌లో కలెక్టర్ వైద్యాధికారులతో సమీక్షించారు. కలెక్టర్ మాట్లాడుతూ 1,584 మందిని తదుపరి చికిత్స నిమిత్తం రిఫర్ చేశామని, వీరిలో 356 మంది వైద్య పరీక్షలు చేయించుకున్నారని చెప్పారు. మిగతా వారికి రానున్న రెండు రోజుల్లో పరీక్షలు పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. 985 మందికి తదుపరి వైద్య సాయం అవసరమని గుర్తించగా, వారిలో 560 మందికి సాధారణ సర్జరీలు నిర్వహించడం, మిగిలిన వారికి నెలవారీ మందులను అందజేయాల్సి ఉందన్నారు. ఇప్పటికే 25 మందికి సర్జరీలు పూర్తి చేసినట్లు తెలిపారు. మిగిలిన వారికి సర్జరీలకు షెడ్యూల్ రూపొందించి, ఆరోగ్యశ్రీ నెట్ వర్క్ హాస్పిటల్స్, ప్రభుత్వ ఆసుపత్రులలో ఆపరేషన్లు పూర్తి చేయాలని ఆదేశించారు.

ప్రిన్సిపాల్స్ గైర్హాజరుపై ఆగ్రహం

సాక్షి, భీమవరం: ఇంటర్ ఉత్తీర్ణత పెంచడానికి భీమవరం కలెక్టరేట్‌లో మంగళవారం ఏర్పాటు చేసిన సమీక్షా సమావేశానికి అనేక ప్రైవేటు కళాశాలల ప్రిన్సిపాల్స్ రాకపోవడం పట్ల కలెక్టర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇంటర్ ఉత్తీర్ణత కాని విద్యార్థులు తప్పనిసరిగా ఏదొక కోర్సులో చేరేలా సంబంధిత అధికారులు కృషి చేయాలని ఆదేశించారు. చదువు మానేసినవారి ఆసక్తిని తెలుసుకుని తిరిగి కళాశాలలో లేదా ఓపెన్ స్కూల్‌లో చేరేలా, చదువుపై ఆసక్తి లేని వారికి వృత్తి విద్య శిక్షణలో చేర్పించాలన్నారు.

ఆడుదాం ఆంధ్రాకు ఏర్పాట్లు చేయండి

సాక్షి, భీమవరం: ఆడుదాం ఆంధ్ర ఆటల పోటీల నిర్వహణకు అవసరమైన ఏర్పాట్లను పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. కలెక్టరేట్‌లో పోటీల ఏర్పాట్లపై సంబంధిత అధికారులతో సమీక్షించిన సందర్భంగా ఆమె మాట్లాడారు. ప్రతి గ్రామంలో వాలీబాల్, బ్యాడ్మింటన్, ఖోఖో, కబడ్డీ, క్రికెట్ ఆటలను తప్పనిసరిగా నిర్వహించాలని దీనికి 15 ఏళ్లు నిండిన బాలబాలికల జట్లను సిద్ధం చేయాలన్నారు.

క్లుప్తంగా

నరసాపురం చేరుకున్న ప్రజా చైతన్యయాత్ర



చీఫ్ విప్ ముదునూరి ప్రసాదరాజును కలిసిన కావూరి జయకుమార్

నరసాపురం రూరల్ : జగనన్న మళ్లీ ముఖ్యమంత్రి కావాలని కోరుతూ 175 ఎమ్మెల్యే స్థానాల్లోనూ విజయఢంకా మోగాలని కోరుకుంటూ చేపట్టిన ప్రజా చైతన్యయాత్ర మంగళవారం నరసాపురం చేరుకుంది. ఈ సందర్భంగా చీఫ్ విప్ ముదునూరి ప్రసాదరాజును కలసిన యాత్ర నిర్వాహకుడు, జగనన్న రాష్ట్ర అభిమాన సంఘం నాయకుడు కావూరి జయకుమార్ మాట్లాడుతూ ఇడుపులపాయలోని స్వర్గీయ వైఎస్ రాజశేఖరరెడ్డి ఘాట్ నుంచి ఈ ఏడాది సెప్టెంబర్ 12న ఆటోయాత్ర ప్రారంభించానన్నారు. ఇప్పటివరకు 18 జిల్లాల మీదుగా 63వ రోజుకు యాత్ర చేరిందన్నారు. డిసెంబర్ 21వ తేదీ నాటికి శ్రీకాకుళం జిల్లా ఇచ్చాపురం చేరుకుని 100 రోజుల యాత్ర పూర్తి అవుతుందన్నారు. ఇచ్ఛాపురంలోని జగనన్న సంకల్ప పాదయాత్ర విజయ స్థూపం వరకు యాత్ర కొనసాతుందన్నారు. అక్కడే జగనన్న పుట్టినరోజు వేడుకల్లో పాల్గొని యాత్రను ముగిస్తానన్నారు. యాత్రలో భాగంగా దళితులు, దళిత బహుజనులు, బడుగు, బలహీన వర్గాలు, మైనార్టీలు, కాలనీల్లో పర్యటిస్తూ జగనన్న పాలనలోని మేలును ప్రజలకు వివరిస్తూ అవగాహన కల్పిస్తున్నానని జయకుమార్ తెలిపారు.

విద్యుత్ చోరీలపై 24 కేసుల నమోదు

ఏలూరు (ఆర్ఆర్‌పేట) : ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా ఈ ఏడాది జనవరి నుంచి అక్టోబర్ వరకు విద్యుత్ చోరీలకు పాల్పడుతున్న వారిపై కేసులు నమోదు చేసినట్లు విజిలెన్స్ అండ్ ఏపీటీఎస్ ఇన్‌స్పెక్టర్ వీ రవికుమార్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉన్నతాధికారుల సూచనల మేరకు ఆకస్మిక తనిఖీలు నిర్వహించి అక్రమంగా విద్యుత్ వినియోగిస్తున్న వారిపై మొత్తం 24 కేసులు నమోదు చేశామన్నారు. వాటిలో ఆక్వా చెరువులపై నాలుగు, పౌల్ట్రీ ఫార్మ్‌లపై మూడు, ఇండస్ట్రియల్ వర్క్‌షాప్‌లపై ఒకటి, డొమెస్టిక్ కనెక్షన్లపై 16 కేసులు నమోదు చేశామన్నారు. ఆయా కేసులకు సంబంధించి విద్యుత్ చౌర్యానికి పాల్పడిన వారికి రూ.2.10 లక్షల జరిమానా విధించామన్నారు. అలాగే వారి నుంచి అపరాధ రుసుముగా రూ.23,55,653 వసూలు చేయనున్నట్లు తెలిపారు. ఉమ్మడి జిల్లాలో ఎవరైనా విద్యుత్ చౌర్యానికి పాల్పడితే వారిపై చట్ట ప్రకారం కేసులు నమోదు చేసి చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. విద్యుత్ చౌర్యంపై, విద్యుత్ సమస్యలపై టోల్‌ఫ్రీ నంబర్ 1912కు ఫోన్ చేసి తెలియజేయవచ్చని పేర్కొన్నారు.

సంక్షేమం అందాలంటే జగనే రావాలి



తణుకులో 'వై ఏపీ నీడ్స్ జగన్' కార్యక్రమంలో మాట్లాడుతున్న మంత్రి కారుమూరి



సకల కొత్తపల్లిలో సంక్షేమ పథకాల బోర్డును ప్రారంభిస్తున్న జెడ్పీ చైర్‌పర్సన్ ఘంటా పద్మశ్రీ



ముత్యాలపల్లిలో మాట్లాడుతున్న చీఫ్ విప్ ముదునూరి ప్రసాదరాజు

తణుకు అర్బన్ : కులం, మతం, పార్టీ బేధాల్లేకుండా పారదర్శకంగా సంక్షేమ పథకాలు అందాలంటే ఆంధ్రప్రదేశ్‌కి మళ్లీ ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి మాత్రమే రావాలని రాష్ట్ర పౌరసరఫరాలు, వినియోగదారుల వ్యవహారాల శాఖ మంత్రి కారుమూరి వెంకట నాగేశ్వరరావు అన్నారు. ఆంధ్రప్రదేశ్‌కి జగనే ఎందుకు కావాలంటే కార్యక్రమంలో భాగంగా మంగళవారం స్థానిక మునిసిపల్ కార్యాలయంలో జేసీఎస్ పట్టణ కన్వీనర్ యిండుగపల్లి బలరామకృష్ణ అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. గత ప్రభుత్వ హయాంలో చంద్రబాబు తన వారికే సంక్షేమం అందించాలని అధికారులకు ఆదేశించారని, కానీ ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రమాణ స్వీకారం చేసిన అనంతరం తనకు ఓటు వేయనివారికి కూడా ఇకపై తాను ముఖ్యమంత్రినే కాబట్టి అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమం అందించాల్సిందిగా అధికారులను ఆదేశించారని చెప్పారు. తాజాగా ప్రభుత్వం చేపట్టిన ఈ కార్యక్రమంలో ప్రతి గడపలోకి వెళ్లి జగనే ఎందుకు రావాలనే నా ప్రశ్నకి ప్రజానీకం సంక్షేమ పథకాల జాబితా చదువుతూ మాకు జగనే కావాలి అని చెబుతుండడం సంతోషంగా ఉందన్నారు. జేసీఎస్ పట్టణ కన్వీనర్ యిండుగపల్లి బలరామకృష్ణ మాట్లాడుతూ పాదయాత్రలో అందరి కష్టాలు నేరుగా చూసిన వ్యక్తిగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి సృష్టించిన సంక్షేమం ఒక చరిత్రని, అన్ని వర్గాలకు ఆ సంక్షేమం అందాలంటే మరల జగనే రావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ మాజీ చైర్మన్ చిట్టూరి శ్రీవెంకట సుబ్బారావు, ఏఎంసీ చైర్మన్ నత్తా కృష్ణవేణి, వైఎస్సార్‌సీపీ పట్టణ అధ్యక్షుడు మంగెన సూర్య, వైఎస్సార్‌సీపీ వైద్యవిభాగం జిల్లా అధ్యక్షుడు డాక్టర్ దాట్ల సుందరరామరాజు, పట్టణ మహిళాధ్యక్షురాలు నూకల కనకదుర్గ, పిల్లి సూర్యారావు, తాటిపర్తి వాసు, సామంతుల అప్పారావు, అభిషేక్, నారాయణ అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

జగన్‌తోనే రాష్ట్రానికి బంగారు భవిష్యత్

నరసాపురం రూరల్: సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డితోనే ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి బంగారు భవిష్యత్ ఉంటుందని రాష్ట్ర ప్రభుత్వ చీఫ్ విప్ ముదునూరి ప్రసాదరాజు అన్నారు. మంగళవారం మొగల్తూరు మండలంలోని ముత్యాలపల్లి, కొత్తోట గ్రామ సచివాలయం వద్ద 'వై ఏపీ నీడ్స్ జగన్' కార్యక్రమాల్లో భాగంగా ఏర్పాటు చేసిన సభలో ఆయన పాల్గొన్నారు. తొలుత ఆయా గ్రామాల ప్రగతి నివేదిక ఫ్లెక్సీలను ఆవిష్కరించి పార్టీ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ముదునూరి మాట్లాడుతూ అర్హత ఉన్న ప్రతి పేదవారినీ గుర్తించి చేయూత నివ్వాలన్నదే ప్రభుత్వ ముఖ్య ఉద్దేశమన్నారు. కుటుంబంలో మేలుచేసి భరోసాగా నిలవడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు. అర్హులైన అందరికీ సంక్షేమ పథకాలను దళారీ వ్యవస్థ లేకుండా అమలు పరుస్తున్నామన్నారు. గడచిన నాలుగున్నర సంవత్సరాల కాలంలో నియోజకవర్గంలోని 70 వేల కుటుంబాలకు సంక్షేమ పథకాల ద్వారా రూ.1,500 కోట్ల లబ్ధి అందించామన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ సభ్యులు తిరుమాని బాబ్జి, వైస్ ఎంపీపీ కైల సుబ్బారావు, జిల్లా మత్స్యకార సంఘం అధ్యక్షులు అంద్రాజు చల్లారావు, రాష్ట్ర మత్స్యకార సంఘం బోర్డు డైరెక్టర్ బి.పూర్ణచంద్రరావు, ఎస్సీ సెల్ అధ్యక్షులు కొల్లాబత్తుల రవికుమార్, కొత్తోట సర్పంచ్ పడవల సత్యనారాయణ, ఎంపీటీసీ సభ్యులు లింగం ఏసుబాబు, రేవు రాంబాబు, తిరుమల పెద్దిరాజు, పొన్నమండ సూరయ్య పాల్గొన్నారు.

మా నమ్మకం నువ్వే జగన్

పెదపాడు: సంక్షేమ పథకాలు కావాలంటే జగనన్నను ముఖ్యమంత్రిని చేసుకోవాల్సిన బాధ్యత అందరిపైనా ఉందని జెడ్పీ చైర్‌పర్సన్ ఘంటా పద్మశ్రీ అన్నారు. సత్యవోలులో మా నమ్మకం నువ్వే జగన్, ఆంధ్రప్రదేశ్‌కి జగనే ఎందుకు కావాలంటే కార్యక్రమాలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆమె ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్ పాలనలో రాష్ట్రంలోని అన్ని వర్గాలకు సమన్యాయం చేస్తూ ఆర్థికంగా ఆదుకుంటున్నారన్నారు. సంక్షేమ పాలన కొనసాగాలంటే వైఎస్ జగన్ మళ్లీ ముఖ్యమంత్రిగా రావడం ఈ రాష్ట్రానికి అవసరమన్నారు. గతంలో ఎన్నడూ లేని విధంగా ప్రజలకు అనేక సంక్షేమ పథకాల ద్వారా వైఎస్ జగన్ ప్రభుత్వం లబ్ధి చేకూరుస్తోందన్నారు. అనంతరం సకల కొత్తపల్లి గ్రామానికి వచ్చిన సంక్షేమ పథకాల బోర్డును జెడ్పీ చైర్‌పర్సన్ ప్రారంభించారు. తొలుత ప్రతి గడపకూ వెళ్లి గత ప్రభుత్వం ఇస్తానన్న హామీలు, జగనన్న నెరవేర్చిన హామీలను ప్రజలకు వివరించారు. అనంతరం పార్టీ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ అప్పన ప్రసాద్, ఎంపీపీ బత్తుల రత్నకుమారి, గోగుంట సొసైటీ అధ్యక్షుడు భావరాజు సత్యన్నారాయణ, జిల్లా రైస్ మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు ఆళ్ల సతీష్ చౌదరి, జిల్లా బీసీ సెల్ అధ్యక్షుడు ఘంటా ప్రసాదరావు, గ్రామ సచివాలయాల మండల కన్వీనర్ అక్కినేని గోపి, స్థానిక సర్పంచ్ చేపేని కృష్ణ, స్థానిక నాయకులు బత్తుల ఏసురాజు, సాధం కిశోర్, రెళ్ల రమేష్, కడిమి గోవిందరావు పాల్గొన్నారు.

ఎకో సెన్సిటివ్ జోన్ పరిధిని తగ్గించాలి

- ప్రభుత్వాన్ని కోరిన కొల్లేరు గ్రామాల పెద్దలు, ఆక్వా రైతులు
- అటవీశాఖ ఆధ్వర్యంలో ఏలూరులో అవగాహన సదస్సు



సదస్సులో మాట్లాడుతున్న అటవీ శాఖ రేంజర్ కుమార్

ఏలూరు రూరల్ : కొల్లేరు చుట్టూ ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఎకో సెన్సిటివ్ జోన్ (సున్నిత పర్యావరణ ప్రాంతం) పరిధిని తగ్గించాలని కొల్లేరు గ్రామాల పెద్దలు కోరారు. ఏలూరు జిల్లా అటవీశాఖ ఆధ్వర్యంలో ఏలూరు తహసీల్దార్ కార్యాలయ ఆవరణలో ఎకో సెన్సిటివ్ జోన్‌పై మంగళవారం అవగాహన సదస్సు నిర్వహించారు. అటవీశాఖ వన్యప్రాణి విభాగం ఏలూరు రేంజర్ ఎస్వీకే కుమార్ సదస్సుకు అధ్యక్షత వహించారు. సదస్సులో ఏలూరు రూరల్ గ్రామాల నుంచి ప్రజలు, వ్యాపారులు, ప్రజాప్రతినిధులు హాజరయ్యారు. ఈ సందర్భంగా కుమార్ మాట్లాడుతూ ప్రభుత్వం కొల్లేరు చుట్టూ 10 కిలోమీటర్ల పరిధి వరకూ ఎకో సెన్సిటివ్ జోన్ ఏర్పాటు చేసిందన్నారు. దీనివల్ల పర్యావరణానికి ఎంతో మేలు జరుగుతుందన్నారు. ఎకో జోన్‌పై అవగాహన కల్పించేందుకు కొల్లేరు చుట్టుపక్కల గ్రామాల్లో ఈ నెల 14, 15, 16 తేదీల్లో సదస్సులు నిర్వహిస్తున్నామన్నారు. ఎకో సెన్సిటివ్ జోన్ వల్ల ఎదురయ్యే అనుకూల, ప్రతికూల అంశాలు తెలియజేయాలని ప్రజలను కోరారు. దీనిపై ఏలూరు ఎంపీపీ పెన్మెత్స శ్రీనివాసరాజు మాట్లాడుతూ జోన్ పరిధిని 10 కిలోమీటర్ల వరకు విస్తరించడం వల్ల ఆక్వా రంగం అభివృద్ధికి ఆటంకం ఏర్పడుతుందన్నారు. జోన్ పరిధి తగ్గిస్తే ఆక్వా రంగం అనుబంధ సంస్థలు ఏర్పాటవుతాయన్నారు. దీనివల్ల మత్స్య పరిశ్రమ మరింత అభివృద్ధి చెంది ఉపాధి అవకాశాలు పెరుగుతాయన్నారు. వైఎస్సార్ సీపీ పైడిచింతపాడు నాయకుడు ముంగర సంజీవ్‌కుమార్ మాట్లాడుతూ కొల్లేరు చుట్టుపక్కల వందల ఎకరాల ప్రైవేటు భూముల్లో లంక గ్రామాల ప్రజలు చేపలు, రొయ్యల సాగుచేస్తున్నారని గుర్తు చేశారు. వందలాది కుటుంబాలకు ఇదే జీవనాధారం అన్నారు. ఆక్వా కల్చర్ వల్ల ప్రభుత్వానికి సైతం పెద్ద ఎత్తున విదేశీ మారక ద్రవ్యం లభిస్తోందన్నారు. దీన్ని గుర్తించి ఎకో సెన్సిటివ్ జోన్ పరిధిని తగ్గించాలని కోరారు. జోన్ పరిధిని ఒక కిలోమీటర్ తగ్గిస్తే మరిన్ని ఐస్, తవుడు ఫ్యాక్టరీలు, చేపల మేత తదితర ఆక్వా రంగం అనుబంధ సంస్థలు ఏర్పాటవుతాయని వడ్డి కార్పొరేషన్ డైరెక్టర్ మండల కొండలరావు సూచించారు. వీరితో పాటు పలువురు వ్యాపారస్తులు, చేపల సాగుదారులు, రైతులు తమ అభిప్రాయాలను అధికారులకు వివరించారు. దీనిపై స్పందించిన రేంజర్ ప్రభుత్వ ఆదేశాల మేరకు కొల్లేరు పరిసర గ్రామాల పెద్దలు, వివిధ రంగాల ప్రతినిధులు, ప్రజల నుంచి సేకరించిన అభిప్రాయాలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళతామన్నారు. సదస్సులో ఏలూరు ఎంపీడీఓ బి.ప్రణవి, రూరల్ తహసీల్దార్ జె.శ్రీనివాసరావుతో పాటు అటవీశాఖ అధికారులు పాల్గొన్నారు.

సామాజిక సాధికార బస్సు యాత్ర

విజయవంతం చేయాలి

పార్టీ శ్రేణులతో మంత్రి కారుమూరి



పార్టీ శ్రేణుల సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి కారుమూరి

తణుకు అర్బన్: తణుకులో ఈనెల 18న నిర్వహించే సామాజిక సాధికార బస్సు యాత్రను విజయవంతం చేసేందుకు పార్టీ శ్రేణులంతా కృషి చేయాలని రాష్ట్ర పౌరసరఫరాలు, వినియోగదారుల వ్యవహారాల శాఖ మంత్రి కారుమూరి వెంకట నాగేశ్వరరావు పిలుపునిచ్చారు. తణుకు వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో మంగళవారం నిర్వహించిన పార్టీ శ్రేణుల సమావేశంలో మంత్రి మాట్లాడారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అందిస్తున్న సంక్షేమం, అభివృద్ధి, మంచి పనులను ప్రజల్లోకి తీసుకువెళ్లే సదుద్దేశమే సామాజిక సాధికార బస్సు యాత్ర లక్ష్యమని అన్నారు. బడుగు, బలహీన వర్గాలకు సీఎం వైఎస్ జగన్ ఎంతో మేలు చేస్తున్నారని, వారందరినీ కలుసుకునేందుకు ఈ బస్సు యాత్ర దోహదపడుతుందన్నారు. ఈ యాత్రలో రాష్ట్ర మంత్రులు చెల్లుబోయిన వేణుగోపాలకృష్ణ, మేరుగ నాగార్జున, ఎంపీలు మిథున్‌రెడ్డి, నందిగం సురేష్, సినీ హీరో అలీతోపాటు పలువురు ప్రముఖులు పాల్గొంటారని వివరించారు. ఏఎంసీ మాజీ చైర్మన్ చిట్టూరి శ్రీవెంకట సుబ్బారావు మాట్లాడుతూ బస్సుయాత్రను పార్టీ శ్రేణులంతా ప్రతిష్టాత్మకంగా తీసుకుని బాధ్యతలు పంచుకోవాలని సూచించారు. 18వ తేదీన మధ్యాహ్నం 3 గంటల సమయంలో వేల్పూరు రోడ్డులోని భాష్యం స్కూలు ప్రాంతం నుంచి ఈ బస్సు యాత్ర ప్రారంభమై, నరేంద్ర సెంటర్ దాటి ట్రెండ్స్ మాల్ ప్రాంతంలో సభావేదిక వరకు బస్సు యాత్ర కొనసాగుతుందని చెప్పారు. ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొనే ఈ బస్సుయాత్రలో పార్టీ శ్రేణులంతా యాత్రలో పాల్గొనే ప్రజలకు అవసరమైన సౌకర్యాలను కల్పించేందుకు కృషి చేయాలని కోరారు. ఏఎంసీ చైర్మన్ నత్తా కృష్ణవేణి, వైఎస్సార్‌సీపీ పట్టణ అధ్యక్షుడు మంగెన సూర్య, రాష్ట్ర మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్ డైరెక్టర్ మెహర్ అన్సారీ, జేసీఎస్ పట్టణ కన్వీనర్ యిండుగపల్లి బలరామకృష్ణ, వైఎస్సార్‌సీపీ వైద్య విభాగం జిల్లా అధ్యక్షుడు డాక్టర్ దాట్ల సుందరరామరాజు, పట్టణ మహిళాధ్యక్షురాలు నూకల కనకదుర్గ, నియోజకవర్గ పరిశీలకులు జక్కంశెట్టి రాజేంద్రప్రసాద్ పాల్గొన్నారు.

జాతీయ అథ్లెటిక్స్‌లో సత్తా చాటిన సాహిల్‌బాబు



బంగారు పతకంతో సాహిల్‌బాబు

ఏలూరు రూరల్: జాతీయ అథ్లెటిక్స్ చాంపియన్‌షిప్ పోటీల్లో ఏలూరు క్రీడాకారుడు కైలా శ్యామ్‌సుందర్ సాహిల్‌బాబు మరోసారి సత్తా చాటి బంగారు పతకం చేజిక్కించుకున్నాడు. 80 మీటర్ల హార్డిల్స్‌లో కేవలం 10.55 సెకన్లలో పూర్తి చేసి కొత్త రికార్డు సృష్టించాడు. వివరాల్లోకి వెళితే.. ఈ నెల 7వ తేదీ నుంచి 10 వరకు తమిళనాడు రాష్ట్రం కోయంబత్తూరులో 38వ జాతీయ జూనియర్ అథ్లెటిక్స్ చాంపియన్‌షిప్ పోటీలు జరిగాయి. అండర్-16 విభాగంలో పాల్గొన్న ఏలూరు కుర్రాడు సాహిల్‌బాబు టర్ఫ్ ట్రాక్‌పై సాధన చేసిన అథ్లెట్లను సైతం మట్టి కరిపించాడు. గత ఏడాది కేరళ కుర్రాడు నెలకొల్పిన 10.61 సెకన్ల రికార్డును అధిగమించి, సరికొత్త జాతీయ రికార్డుతో విజేతగా అవతరించాడు. ఏలూరు అల్లూరి సీతారామరాజు స్టేడియంలో కోచ్ దేవరపల్లి ప్రసాద్ వద్ద సాహిల్‌బాబు శిక్షణ పొందుతున్నాడు. గతనెల సౌత్ ఇండియా అథ్లెటిక్స్ పోటీల్లో సైతం బంగారు పతకం సాధించాడు. అండర్-16 విభాగం, 100 మీటర్ల పరుగును 10.98 సెకన్లలో పూర్తి చేసి కొత్త రికార్డు సృష్టించాడు. సాహిల్‌బాబు వరుస విజయాలతో ఏలూరు జిల్లా అథ్లెటిక్స్‌లో కొత్త ఉత్సాహం వచ్చింది. సాహిల్‌బాబు విజయాన్ని పురస్కరించుకుని బుధవారం ఏలూరులో అథ్లెట్లు, క్రీడాభిమానులు ర్యాలీ చేపట్టేందుకు సిద్ధమవుతున్నారు.

నాయీబ్రాహ్మణులకు అండగా సీఎం జగన్

- జంగారెడ్డిగూడెంలో సీఎం చిత్రపటానికి క్షీరాభిషేకం
- జగనన్న చేదోడు పథకం కింద ఆర్థిక సాయంపై హర్షం



జంగారెడ్డిగూడెంలో సీఎం వైఎస్ జగన్ చిత్రపటానికి క్షీరాభిషేకం చేస్తున్న నాయీబ్రాహ్మణులు

జంగారెడ్డిగూడెం : నాయీ బ్రాహ్మణులకు సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సముచిత స్థానం కల్పిస్తూ తోడుగా నిలిచారని మున్సిపల్ వైస్ చైర్మన్ ముప్పిడి వీరాంజనేయులు, వైఎస్సార్ సీపీ పట్టణాధ్యక్షులు చిటికెల అచ్చిరాజు అన్నారు. జంగారెడ్డిగూడెం నాయీబ్రాహ్మణ సంఘ నెలవారి సర్వసాధారణ సమావేశం పట్టణ అధ్యక్షులు మల్లవరపు నాగపాసు ఆధ్వర్యంలో మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా జగనన్న చేదోడు పథకం ద్వారా నాయీబ్రాహ్మణులకు రూ.పదివేలు ఆర్థిక సాయం అందించిన సందర్భంగా చింతలపూడి నాయీబ్రాహ్మణ సేవా సంఘం అధ్యక్షులు చిప్పాడ నరసింహారావు అధ్యక్షతన సీఎం వైఎస్ జగన్ చిత్రపటానికి క్షీరాభిషేకం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వీరాంజనేయులు, అచ్చిరాజు మాట్లాడుతూ సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఎన్నికల సమయంలో నాయీబ్రాహ్మణులకు ఇచ్చిన హామీలన్నీ నెరవేర్చారని, ఫెడరేషన్ రద్దుపరిచి కార్పొరేషన్ ఇచ్చారని, జగనన్న చేతోడు ద్వారా నాలుగు విడతలుగా రూ.40 వేలు బ్యాంకు ఖాతాలో వేశారని, ప్రతి దేవాలయాల్లో పాలకవర్గంలో ఒకరికి అవకాశం కల్పిస్తున్నారని, నాయీబ్రాహ్మణ కులం పేరుతో దూషిస్తే కఠిన చర్యలు తీసుకునేలా జీవో నంబర్ 50 విడుదల చేశారని, 150 యూనిట్లు ఉచిత విద్యుత్తు అమలు చేస్తున్నారని, నాయీబ్రాహ్మణులకు అండగా వైఎస్సార్ సీపీ ప్రభుత్వం ఉంటుందని తెలియజేశారు. కొప్పుల దుర్గాప్రసాద్, గుమ్ములూరి రాకేష్, ఎస్.ఆనంద్, కంకిపాటి సత్యనారాయణ, నడింపల్లి సత్యనారాయణ, వొల్లూరు వెంకట్ పాల్గొన్నారు.

అనుమానాస్పద స్థితిలో మహిళ మృతి

బుట్టాయగూడెం (జీలుగుమిల్లి): జీలుగుమిల్లి మండలం రాచన్నగూడెంలో అనుమానాస్పద స్థితిలో ఒక మహిళ మృతి చెందింది. కుటుంబ సభ్యులు, పోలీసులు తెలిపిన వివరాలిలా ఉన్నాయి. రాచన్నగూడెం గ్రామానికి చెందిన కన్నోజు అనసూయ (70) అనే మహిళ సోమవారం అల్లిపల్లి గ్రామంలో బంధువుల ఇంటికి వెళుతున్నానని చెప్పి ఇంటి నుంచి బయటకు వెళ్లింది. అయితే తెల్లవారేసరికి ఎర్రచెరువు గట్టుపై విగతజీవిగా పడి ఉంది. స్థానికులు ఆమెను గుర్తించి కుటుంబ సభ్యులకు సమాచారం అందించారు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు ఎస్సై చంద్రశేఖర్ అనుమానాస్పద మృతిగా నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

శ్రీవారి దేవస్థానంలో మరో ఉద్యోగి సస్పెన్షన్

ద్వారకాతిరుమల: శ్రీవారి నివేదన ప్రసాదాల తయారీకి వినియోగించే రసవర్గాలు పక్కదారి పట్టిన ఘటనలో మరో ఉద్యోగిని మంగళవారం సస్పెండ్ చేసినట్టు ఆలయ ఈఓ వేంద్ర త్రినాథరావు తెలిపారు. అలాగే ఒక అవుట్ సోర్సింగ్ ఉద్యోగిని విధుల నుంచి తొలగించినట్టు చెప్పారు. ప్రసాదాల తయారీకి వినియోగించే రసవర్గాలు, జీడిపప్పు, కందిపప్పును కొందరు ఉద్యోగులు పక్కదారి పట్టించారు. విషయం ఈఓ దృష్టికి వెళ్లడంతో ఏఈఓ శ్రీనివాస్‌ను విచారణాధికారిగా నియమించారు. ఆయన నివేదిక ఆధారంగా ఇప్పటికే సీనియర్ అసిస్టెంట్ రాంబాబును సస్పెండ్ చేశారు. ఏఈఓ ఆర్.లక్ష్మణస్వామికి, సూపరింటెండెంట్ మద్దాల శ్రీనుకి మెమోలు జారీ చేశారు. తాజాగా వంట స్వామి జి.వెంకటాచార్యులను సస్పెండ్ చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. అతడికి సహాయకుడిగా ఉన్న అవుట్‌సోర్సింగ్ ఉద్యోగి పి.ప్రవీణ్‌ను విధుల నుంచి తొలగించినట్టు తెలిపారు. మొత్తం రూ. 1.84 లక్షల విలువైన రసవర్గాలు పక్కదారి పట్టినట్టు గుర్తించామని ఈఓ పేర్కొన్నారు.

గంజాయి తరలిస్తున్న ముగ్గురి అరెస్టు



లింగగూడెం చెక్‌పోస్టు వద్ద తనిఖీల్లో పట్టుబడిన నిందితులతో ఎస్ఈబీ అధికారులు

చింతలపూడి : లింగగూడెం చెక్‌పోస్టు వద్ద ఎస్ఈబీ ఆధ్వర్యంలో మంగళవారం నిర్వహించిన తనిఖీల్లో గంజాయి రవాణా చేస్తున్న ముగ్గురు వ్యక్తులను అదుపులోకి తీసుకుని 8.5 కిలోల గంజాయిని స్వాధీనం చేసుకున్నట్లు చింతలపూడి ఎస్ఈబీ సీఐ సాయి స్వరూప్ చెప్పారు. తెలంగాణ రాష్ట్రంలో ఎన్నికల నేపథ్యంలో ఎస్పీ డి.మేరీ ప్రశాంతి ఆదేశాల మేరకు రాష్ట్ర సరిహద్దుల వద్ద చెక్‌పోస్టులను ఏర్పాటు చేసి మద్యం, మత్తుపదార్థాలు వంటివి రవాణా చేయకుండా కఠిన చర్యలు చేపట్టామన్నారు. దీనిలో భాగంగా మంగళవారం ఎస్ఈబీ టాస్క్‌ఫోర్స్ ఇన్‌స్పెక్టర్ కృష్ణ ధనరాజుకు వచ్చిన సమాచారం మేరకు ఎస్ఈబీ ఎస్సై అల్లురయ్య, వై.దుర్గప్రసాద్, సిబ్బందితో కలిసి లింగగూడెం చెక్‌పోస్ట్ వద్ద వాహన తనిఖీలను నిర్వహించారన్నారు. ఈ తనిఖీల్లో కారులో 8.5 కిలోల గంజాయిని తరలిస్తున్న భీమడోలుకు చెందిన దత్తి చందు, పప్పుల సురేష్, చాటపర్రుకు చెందిన కొలుసు సాయితే అనే ముగ్గురు వ్యక్తులను అదుపులోకి తీసుకున్నామన్నారు. వీరిని విచారణ చేయగా, లంబసింగి సమీపంలోని గ్రామం నుంచి గుర్తు తెలియని వ్యక్తి నుంచి గంజాయి తీసుకుని తెలంగాణకు తరలిస్తున్నట్లు తేలిందన్నారు. గంజాయి, కారు, మూడు సెల్‌ఫోన్‌లను స్వాధీనం చేసుకుని ముగ్గురిపై కేసు నమోదు చేసినట్లు కృష్ణ ధనరాజు తెలిపారు.

మోగల్లులో చోరీ

పాలకోడేరు: మోగల్లులోని పెన్నేరమ్మ, మారమ్మ దేవాలయంలో సోమవారం అర్ధరాత్రి చోరీ జరిగింది. ఎస్సై నాళం శ్రీనివాసరావు తెలిపిన వివరాలిలా ఉన్నాయి. ఆలయం తాళాలను బద్దలు కొట్టి లోపల హుండీల్లో ఉన్న రూ.50వేల నగదును గుర్తు తెలియని దుండగులు అపహరించారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

క్లుప్తంగా

చలో విజయవాడ విజయవంతం చేయాలి



సమావేశంలో మాట్లాడుతున్న ప్రతాప్

తణుకు: ప్రజారక్షణభేరి కార్యక్రమంలో భాగంగా బుధవారం జరిగే చలో విజయవాడ విజయవంతం చేయాలని సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పీవీ ప్రతాప్ కోరారు. మంగళవారం తణుకు పట్టణంలోని స్థానిక మహిళా కళాశాల నుంచి వెంకటేశ్వర థియేటర్ సెంటర్ వరకు బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ప్రతాప్ మాట్లాడుతూ ప్రజల పక్షాల సీపీఎం రూపొందించిన ప్రజా ప్రణాళిక ఏ పార్టీ అయినా అమలు చేయాలన్నారు. ప్రజలపై భారాలు ఇటీవలి కాలంలో పెరిగాయని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు అడ్డగర్ల అజయకుమారి, గార రంగారావు, పి.దక్షిణామూర్తి, కామన మునిస్వామి తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా గౌరీదేవికి ప్రత్యేక పూజలు



గౌరీదేవికి ప్రత్యేక పూజలు చేస్తున్న దృశ్యం

పెంటపాడు: మండలంలోని సంగం మేడ వద్ద వేంచేసియున్న గౌరీదేవి అమ్మవారి వార్షిక ఉత్సవాలు వైభవంగా జరుగుతున్నాయి. ఈ సందర్భంగా మంగళవారం అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. అధిక సంఖ్యలో భక్తులు అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు.

గ్రూప్ -1 విద్యార్థికి అభినందనలు



కడలి జయకృష్ణను అభినందిస్తున్న శశి స్కూల్ యాజమాన్యం

తణుకు టౌన్: బాలల దినోత్సవం సందర్భంగా తణుకు శశి ఇంగ్లీష్ మీడియం స్కూల్‌లో గ్రూప్ 1 ఉద్యోగాలు పొందిన ఇద్దరు విద్యార్థులను సత్కరించినట్లు శశి విద్యా సంస్థల కాంపస్ ఇన్‌చార్జి నిమ్మగడ్డ రాజేంద్ర ప్రసాద్ తెలిపారు. మంగళవారం భారత ప్రథమ ప్రధాన మంత్రి జవహర్ లాల్ నెహ్రూ జయంతి సందర్భంగా స్కూల్‌లో నిర్వహించిన కార్యక్రమంలో ఇటీవల గ్రూప్ 1 ఫలితాలలో డీఎస్పీగా ఎంపికైన కడలి జయకృష్ణ, డీఆర్‌డీవో బెంగుళూరులో సైంటిస్ట్‌గా ఎంపికైన గజ్జల అనూషలను శశి స్కూల్ తరపున సత్కరించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ నాదెళ్ల ప్రసాద్, ఇతర ఉపాధ్యాయ సిబ్బంది పాల్గొన్నారు.

సొసైటీల ద్వారా రైతులకు విశిష్ట సేవలు

కాళ్ల: సొసైటీల ద్వారా రైతులకు మరిన్ని విశిష్ట సేవలు అందించాలని రాష్ట్ర సహకార యూనియన్ డిప్యూటీ రిజిస్ట్రార్ కె.వెంకటేశ్వరరావు అన్నారు. 70వ సహకార వారోత్సవాలు సందర్భంగా మంగళవారం స్థానిక సొసైటీ కార్యాలయంలో సప్తవర్ణ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సహకార రంగంలో వచ్చిన మార్పులు వ్యాపార అవకాశాలను ఉపయోగించుకుని సభ్యులు, ప్రజలకు కావాల్సిన సేవలను అందించేందుకు సమిష్టిగా కృషి చేయాలన్నారు. సొసైటీ సీఈవో జంపన సాయిగీత, భీమవరం డీఎల్‌సీఓ ఎస్‌డీఎల్‌సీఓ సొసైటీ సిబ్బంది పాల్గొన్నారు.

పంచారామ క్షేత్రంలో పూజలు



పార్వతీదేవి అమ్మవారు

భీమవరం(ప్రకాశం చౌక్): భీమవరం పంచారామ క్షేత్రం శ్రీ ఉమాసోమేశ్వరజనార్దన స్వామి వారి దేవస్థానం నందు కార్తీక మాస మహోత్సవాలు వైభవంగా ప్రారంభమయ్యాయి. మంగళవారం తెల్లవారు జామున నుంచే స్వామివారికి ప్రత్యేక అభిషేకాలు నిర్వహించారు. అనంతరం స్వామివారికి ప్రత్యేక అలంకరణ చేసి పూజలుచేశారు. అలాగే దేవస్థానంలో కొలువైన శ్రీ పార్వతీదేవి అమ్మవారికి, అన్నపూర్ణాదేవికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి స్వామివారిని దర్శించుకున్నారు. దేవస్థానం కార్యనిర్వహణ అధికారి డి.రామకృష్ణంరాజు, ధర్మకర్తలు, ఆలయ సిబ్బంది, అర్చకులు పర్యవేక్షించారు.

సంక్షేమ సారథిని ఆశీర్వదించండి

- రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి కారుమూరి
- తాడేపల్లిగూడెం, తణుకు డివిజన్లలో ఉద్యమంలా..
- ఆంధ్రప్రదేశ్‌కు జగనే ఎందుకు కావాలంటే కార్యక్రమం
- పాల్గొన్న ప్రజాప్రతినిధులు, వైఎస్సార్ సీపీ శ్రేణులు



తణుకు అర్బన్: 9వ వార్డులో నిర్వహించిన ఆంధ్రప్రదేశ్‌కి జగనే ఎందుకు కావాలంటే కార్యక్రమంలో వృద్ధురాలితో మాట్లాడుతున్న మంత్రి కారుమూరి



తాడేపల్లిగూడెం రూరల్: ఎల్.అగ్రహారం గ్రామంలో జరిగిన సభలో మాట్లాడుతున్న ఏఎంసీ చైర్మన్ ముప్పిడి సంపత్‌కుమార్



ఇరగవరం: గోటేరులో సంక్షేమ పథకాల లబ్ధి వివరాల బోర్డును ఆవిష్కరిస్తున్న సర్పంచ్, వైఎస్సార్‌సీపీ నాయకులు



తణుకు టౌన్: మండపాక గ్రామంలో వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమంలో మాట్లాడుతున్న మండల పార్టీ అధ్యక్షుడు బోడపాటి వీర్రాజు



అత్తిలి: వై ఏపీ నీడ్స్ జగన్ బుక్‌లెట్లు అందజేస్తున్న వైఎస్సార్ సీపీ నాయకులు

తాడేపల్లిగూడెం రూరల్: రాష్ట్రంలో అన్నివర్గాలకూ మేలు చేకూరాలంటే ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డిని మరోసారి అధికారంలోకి తెచ్చుకోవాల్సిన బాధ్యత మనందరిపైన ఉందని ఏఎంసీ చైర్మన్ ముప్పిడి సంపత్‌కుమార్ అన్నారు. ఆంధ్రప్రదేశ్‌కు జగనే ఎందుకు కావాలంటే అనే కార్యక్రమంలో తాడేపల్లిగూడెం, తణుకు మండలాల్లో ఓ ఉద్యమంలా సాగుతోంది. మంగళవారం మండలంలోని ఎల్.అగ్రహారం గ్రామ సచివాలయ ప్రాంగణంలో వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమం నిర్వహించారు. తొలుత సచివాలయ ఆవరణలో పార్టీ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఏఎంసీ చైర్మన్ సంపత్‌కుమార్ మాట్లాడుతూ మంచి పాలకులను ఎన్నుకోవడానికి కుల, మత ప్రమేయం ఉండరాదన్నారు. నియోజకవర్గంలో ప్రజల మంచికోసం ఆలోచించే వ్యక్తి కొట్టు సత్యనారాయణ అని పేర్కొన్నారు. ఏ గ్రామానికి ఏం కావాలో అవగాహన ఆయనకు ఉందన్నారు. మంచి చేసే వారికి అభిమానాన్ని చూపాలన్నారు. అనంతరం ఎల్.అగ్రహారం గ్రామానికి రూ.18.99కోట్ల విలువైన వివిధ సంక్షేమ పథకాల బోర్డులను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఈవోపీఆర్డీ ఎం.వెంకటేష్, సచివాలయ కార్యదర్శి దూలం శ్రీరామ్, సొసైటీ చైర్మన్లు గుమ్మళ్ల తాతారావు, చిక్కాల సత్యనారాయణ, ఎమ్పీటీసీ మార్లపూడి సుబ్బారావు, సొసైటీ డైరెక్టర్ నీలపాల రామన్న, వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు వెలిశెట్టి నరేంద్రకుమార్, నాయకులు శీలంశెట్టి బాలాజీ, కొత్తపల్లిప్రసాద్, పళ్లెం ప్రసాద్, సచివాలయ సిబ్బంది, వలంటీర్లు, గృహసారథులు పాల్గొన్నారు.

సీఎం జగన్‌కు అన్ని వర్గాల ఆదరణ

ఇరగవరం: ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి పాలనపై అన్ని వర్గాల ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారని గోటేరు సర్పంచ్ జుత్తిగ గాయత్రి అన్నారు. మంగళవారం ఇరగవరం మండలం గోటేరు గ్రామ సచివాలయంలో సంక్షేమ పథకాల బోర్డును ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో డీసీఎంఎస్ డైరెక్టర్ పెన్మెత్స సుబ్బరాజు, ఎంపీటీసీ జుత్తిగ రాజేశ్వరి, వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు కొప్పిశెట్టి దుర్గాప్రసాద్, గ్రామపార్టీ అధ్యక్షుడు అన్నాబత్తుల వీరాస్వామి, జుత్తిగ కిశోర్‌కుమార్, జుత్తిగ సుబ్రహ్మణ్యం, ఈవోఆర్డీ పీవీఎస్ నరశింహమూర్తి, ఎంపీడీవో ఎ శ్రీనివాస్, కార్యదర్శి వి గణేష్‌కుమార్ పాల్గొన్నారు.

సంక్షేమ పథకాలు కొనసాగాలంటే జగనే సీఎం కావాలి

అత్తిలి: వైఎస్సార్ కాంగ్రెస్‌పార్టీ ప్రభుత్వ పాలనలో ప్రజలకు అందుతున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలను ప్రతీ కుటుంబానికి వివరించాలని వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు పైబోయిన సత్యనారాయణ చెప్పారు. రాష్ట్రానికి జగనే ఎందుకు కావాలంటే కార్యక్రమాన్ని మంగళవారం అత్తిలి-3 గ్రామ సచివాలయం వద్ద నిర్వహించారు. ముందుగా పార్టీ జెండాను వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు పైబోయిన సత్యనారాయణ ఎగురవేసారు. అనంతరం సచివాలయం వద్ద వైఎస్సార్ సీపీ ప్రభుత్వ పాలనలో ఇప్పటి వరకు సంక్షేమ పథకాల ద్వారా ప్రజలకు అందించిన సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాల వివరాలతో కూడిన డిస్‌ప్లే బోర్డును ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ మక్కా సూర్యనారాయణ, అత్తిలి ఏఎంసీ చైర్మన్ బుద్దరాతి భరణీ ప్రసాద్, జెడ్పీటీసీ సభ్యురాలు అడ్డాల జానకి, సర్పంచ్ గంటావిజేతనాగరాజు, ఉపసర్పంచ్ మద్దాల శ్రీనివాస్, జెడ్పీ కోఆప్షన్ మెంబర్ మహ్మద్ అబీబుద్దీన్, రాష్ట్ర ప్రచార కమిటి అధ్యక్షుడు పెన్మెత్స రామరాజు, మాజీ ఏఎంసీ చైర్మన్లు కూనపరెడ్డి జయరాజు, ఎంపీటీసీ సభ్యురాలు రంభ సుజాత, అత్తిలి టౌన్ అధ్యక్షుడు పోలినాటి చంద్రరావు, వైస్ ఎంపీపీ సుంకర నాగేశ్వరరావు, కంకటాల సతీష్, కోరుకొల్లు వెంకట్రావు, బుడితి సుజన్‌కుమార్, ఆకుల చినబాబు, కాసగాని అబ్బులు, పైబోయిన శ్రీను తహసీల్దార్ ఏవీ రామాంజనేయులు, ఎంపీడీవో ఎండీ అమీలుజమా, ఎమ్మెల్వో వెలగల విజయభాస్కరరెడ్డి పాల్గొన్నారు.



పెంటపాడు: దర్శిపర్రులో గృహసారథులకు కిట్లు అందజేస్తున్న నాయకులు

వేడుకలా 'వై ఏపీ నీడ్స్ జగన్' కార్యక్రమం

తణుకు టౌన్: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాలనలో రాష్ట్రంలో అభివృద్ధి పరుగులు పెడుతుందని జెడ్పీటీసీ ముళ్లపూడి అన్నపూర్ణదేవి చెప్పారు. మంగళవారం సాయంత్రం తణుకు రూరల్ మండలం మండపాక గ్రామంలోని 1వ సచివాలయం వద్ద నిర్వహించిన ఆంధ్రప్రదేశ్‌కి జగనే ఎందుకు కావాలని అనే అంశంపై జరిగిన కార్యక్రమంలో ఆమె ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సమావేశానికి మండల వైఎస్సార్సీపీ పార్టీ అధ్యక్షుడు బోడపాటి వీర్రాజు అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా గ్రామంలో అమలు చేసిన వివిధ సంక్షేమ పథకాలకు సంబంధించిన బోర్డును ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఏఎంసీ చైర్మన్ ఉండవల్లి జానకి, మండల సచివాలయాల కన్వీనర్ కరిబండి రాజేశ్, మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు జంగం ఆనందకుమార్, పైడిపర్రు సొసైటీ అధ్యక్షురాలు వైవీ విజయమూర్తి, వేల్పూరు సొసైటీ అధ్యక్షుడు పెనుమర్తి వెంకట్రామన్న, నాయకులు ముళ్లపూడి బాబూరావు, రామారావు, ఈవోపీఆర్డీ, సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు, గృహ సారథులు, పార్టీ నాయకులు పాల్గొన్నారు.

సీఎం జగన్‌తోనే పేదలకు సంక్షేమం

పెంటపాడు: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డితోనే పేదలకు పూర్తి స్థాయిలో పారదర్శకంగా సంక్షేమం అందుతుందని ఎంపీపీ దాసరి హైమావతి అన్నారు. మంగళవారం పెంటపాడు మండలం దర్శిపర్రు గ్రామంలో వై నీడ్ ఏపీ జగన్ కార్యక్రమం నిర్వహించారు. గ్రామంలో ప్రజలకు అందించిన సంక్షేమాన్ని వివరించి, సంక్షేమ డిజిటల్ బోర్డును ఆవిష్కరించారు. అనంతరం వైఎస్సార్ సీపీ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు కైగాల శ్రీనివాస్, పార్టీ గౌరవ అధ్యక్షుడు గుండుమోగుల సాంబయ్య, మండల వ్యవసాయసలహామండలి అధ్యక్షులు కట్టుబోయిన కృష్ణప్రసాద్, మండల సచివాలయాల కన్వీనర్ మైలవరపు పెదబాబు, ఎంపీటీసీ సభ్యులు తోట నిరీక్షణరావు, మండల గ్రామ కమిటీ అధ్యక్షుడు గుండుమోగుల మునీంద్ర, నాయకులు ఉన్నమట్ల ఏసురత్నం, గృహ సారధులు ఏపూరి భవాని, బుంగా కిషోర్, సుంకర ప్రియబాబు, వలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థి దశ నుంచే పోటీతత్వాన్ని పెంపొందించుకోవాలి



పెంటపాడు: శాఖా గ్రంథాలయ వారోత్సవాల ప్రారంభ కార్యక్రమంలో మాట్లాడుతున్న ఎంపీపీ దాసరి హైమావతి



తాడేపల్లిగూడెం(టీఓసీ): విద్యార్థులతో ముచ్చటిస్తున్న ఉపాధ్యాయులు



తణుకు టౌన్: వేల్పూరు గ్రంథాలయంలో వివిధ దేశాల కరెన్సీ నోట్ల ప్రదర్శనను పరిశీలిస్తున్న విద్యార్థులు



అత్తిలి: శాఖా గ్రంథాలయంలో నెహ్రూ చిత్రపటానికి పూలమాలలు వేస్తున్న సర్పంచ్

పెంటపాడు: విద్యార్థి దశ నుంచే పోటీతత్వాన్ని పెంపొందించుకోవాలని ఎంపీపీ దాసరి హైమావతి పేర్కొన్నారు. పెంటపాడు శాఖా గ్రంథాలయ 56 వ వారోత్సవాలను ఎంపీపీ ప్రారంభించారు. అనంతరం ఎంపీపీ మాట్లాడుతూ ప్రతి ఒక్కరికీ విజ్ఞానాన్ని అందించే గ్రంథాలయాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో కర్రి వరహాలరెడ్డి, సర్పంచ్ తాడేపల్లి సూర్యకళ, గ్రంథాలయాధికారి మహ్మద్ జుల్ఫికర్ ఆలీ లు, ఎంపీటీసీ రెడ్డి సూరిబాబు, మండల ఎస్సీ సంఘ అధ్యక్షుడు తాడేపల్లి ఈశ్వరరావు, మత్యకారసంఘ నాయకులు కాసారపు శ్రీను, ఎస్టీవీఎస్ స్కూల్ హెచ్ఎం రాఘవాచార్యులు, వార్డు సభ్యులు కాసారపు బర్ల జయరాంబాబు, బండారు రాంబాబు, తదితరులు పాల్గొన్నారు. పరిమెళ్ల జెడ్పీస్కూల్లో ఉమ్మడి జిల్లా మానవత చైర్మన్ తాడేపల్లి మోహనరావు ఆధ్వర్యంలో సోషల్ వెల్ఫేర్ విద్యార్థులకు ఉచితంగా పుస్తకాలు, విద్యాసామాగ్రిని అందజేశారు. జట్లపాలెం ఎంపీయుపీ పాఠశాలలో మండల వ్యవసాయసలహామండలి అధ్యక్షుడు కట్టుబోయిన కృష్ణప్రసాద్ ఆధ్వర్యంలో విద్యార్థులకు బహుమతులు అందజేశారు. దర్శిపర్రు , మీనవిల్లూరు, ప్రత్తిపాడు, అలంపురం తదితర గ్రామాలలో బాలల దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు.

బాల్యంలోనే క్రమశిక్షణ అలవర్చుకోవాలి

తాడేపల్లిగూడెం రూరల్: బాల్యంలోనే క్రమశిక్షణను అలవర్చుకోవాలని ప్రధానోపాధ్యాయురాలు ఎస్‌కే.లాల్ బీబీ అన్నారు. మండలంలోని పెదతాడేపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో భారత మాజీ ప్రధాని దివంగత జవహర్ లాల్ నెహ్రూ జయంతి సందర్భంగా మంగళవారం బాలోత్సవ్ నిర్వహించారు. ఈ సందర్భంగా హెచ్‌ఎం లాల్ బీబీ మాట్లాడుతూ విద్యలో పోటీతత్వాన్ని పెంపొందించుకోవాలన్నారు. చదువుతో పాటు క్రీడల, సాంస్కృతిక రంగాల్లో ఆసక్తి కనబర్చాలన్నారు. తద్వారా చదువులో మరింత ఉన్నత స్థితికి చేరడంతో పాటు మానసిక దృఢత్వం చేకూరుతుందన్నారు. అనంతరం విద్య, వివిధ ఆటల పోటీల్లో గెలుపొందిన 240 మంది విద్యార్థులకు మెడల్స్, ప్రశంసా పత్రాలు అందజేశారు. తెలుగు ఉపాధ్యాయిని పి.మేరి పుష్ప, కుటుంబ సభ్యులు ఆర్థిక సహకారం అందించారు. ఉపాధ్యాయులు, ఉపాధ్యాయేతర సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

56వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు ప్రారంభం

అత్తిలి: మండలంలో 56వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలను మంగళవారం అత్తిలిశాఖా గ్రంథాలయంలో గ్రామసర్పంచ్ గంటావిజేత నాగరాజు ప్రారంభించారు. నెహ్రూ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళ్లులర్పించారు. ఈసందర్భంగా సర్పంచ్ విజేత మాట్లాడుతూ విజ్ఞాన సముపార్జనకు గ్రంథాలయాలు ఎంతగానో దోహదపడతాయన్నారు. కార్యక్రమంలో రిటైర్డు లైబ్రేరియన్ గంథం శేషవేంద్రరావు, రీడర్స్ ఫోరం అధ్యక్ష, ఉపాధ్యక్షుడు గారపాటి నాగరాజు, దుడే ఉమామహేశ్వరరావు, వెంకటేశ్వరరావు, గ్రామీణ గ్రంథపాలకుడు హెచ్‌వీఆర్ కిశోర్‌బాబు, దానకృష్ణ, బి మహాలక్ష్మి, పావని తదితరులు పాల్గొన్నారు.

ఆరవల్లిలో....

ఆరవల్లి శాఖా గ్రంథాలయంలో గ్రామ సర్పంచ్ వెలగల సుస్మిత నెహ్రూ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళ్లులర్పించారు. కార్యక్రమంలో ఉపసర్పంచ్ వెలగల అమ్మిరెడ్డి, గ్రంథాలయాధికారి ఎస్ శ్రీనివాసరెడ్డి, విద్యార్థులు పాల్గొన్నారు.

ఉత్సాహంగా బాలల దినోత్సవ వేడుకలు

తణుకు టౌన్: మండలంలోని జాతీయ 56వ గ్రంథాలయ వారోత్సవాలు, బాలల దినోత్సవ వేడుకలను తణుకు మండలంలోని వివిధ గ్రంథాలయాలు, కళాశాలలు, పాఠశాలలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. వేల్పూరు గ్రంథాలయంలో జరిగిన కార్యక్రమంలో ప్రతిభా పురష్కర గ్రహీత అల్లు రామకృష్ణను సత్కరించారు. ఈసందర్భంగా రామకృష్ణ సేకరించిన 120 దేశాలకు చెందిన 1400 నాణేలు, 300 కరెన్సీ నోట్లను గ్రంథాలయంలో ప్రదర్శించారు. తణుకులోని మహిళా గ్రంథాలయంలో బాలల దినోత్సవం, నెహ్రూ జయంతి వేడుకలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ అభివృద్ధి కమిటీ సభ్యులు చిలుకూరి సుజాత, ఏ లక్ష్మీదేవీ, బసవ శ్రీదేవి, గ్రంథాలయ అధికారి ఆర్ నాగమణి, వివిధ పాఠశాలలకు చెందిన విద్యార్థులు పాల్గొన్నారు. తేతలి గ్రామంలోని మండల పరిషత్ పాఠశాలలో హెచ్‌ఎం నాగ సత్య సాయి ఆధ్వర్యంలో బాలల దినోత్సవ వేడుకలను నిర్వహించారు. తణుకు మహిళా కళాశాలలో నిర్వహించిన గ్రంథాలయ వారోత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థినీలకు వ్యాసరచన, వకృత్వం, చిత్రలేఖనం, పుస్తక సమీక్ష వంటి పోటీలను నిర్వహించారు. ఈకార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ కె రామకృష్ణ, గ్రంథాలయాధికారి వి ప్రసన్న కుమారి, డీ స్రవంతి, ఇతర అధ్యాపకులు, విద్యార్థినులు పాల్గొన్నారు.

ఘనంగా బాలల దినోత్సవం

తాడేపల్లిగూడెం (టీఓసీ): పట్టణంలోని భవిత కేంద్రంలో బాలల దినోత్సవ వేడుకలు మంగళవారం ఘనంగా జరిగాయి. మండల విద్యాశాఖ అధికారిణీ పీఎంకే జ్యోతిచే దివ్యాంగుల పిల్లలకు బిస్కెట్స్, చాక్లెట్స్ అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయిని బి.జ్యోతి, ప్రత్యేక ఉపాధ్యాయులు ఎస్‌కే బాల ఈశ్వరయ్య, ఎం.చంద్రకుమారి, సీఆర్‌పీ నాని, టీచర్లు, దివ్యాంగుల విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

ఎయిర్‌స్ట్రిప్ వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో...

ఎయిర్‌స్ట్రిప్ వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో బాలల దినోత్సవాన్ని వాకర్స్ భవనంలో ఘనంగా జరిగింది. అధ్యక్షుడు కె.వి.చలం, కార్యదర్శి పి.కుమారస్వామి, కోశాధికారి పీవీ పరమాత్మ, ప్రవా శ్రీనివాస్, కె.నరసింహమూర్తి, బాకా వెంకటేశ్వరరావు, వనచర్ల నాగేంద్ర ప్రసాద్, రాగిరెడ్డి నాగ వరప్రసాద్, త్రిమూర్తులు, బడుగు చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

గ్రంథాలయాల అభివృద్ధికి ప్రజల భాగస్వామ్యం తప్పనిసరి

తాడేపల్లిగూడెం (టీఓసీ): గ్రంథాలయాల అభివృద్ధికి విశేషంగా కృషి చేద్దామని, ప్రజల భాగస్వామ్యం తప్పనిసరి అని రాష్ట్ర గ్రంథాలయ పరిషత్ సభ్యులు వై.నరసింహారావు అన్నారు. 56వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా స్థానిక గ్రేడ్-1 శాఖాగ్రంథాలయంలో మొదటి రోజు మంగళవారం బాలల దినోత్సవ వేడుక నిర్వహించారు. గ్రంథాలయాధికారి వి.శ్రీనివాసరావు, విశ్రాంత ఉద్యోగులు గరికిపాటి బాపయ్య శర్మ, సాల్మన్‌రాజు, కోపల్లె శ్రీనివాస్, కొత్తపల్లి వెంకటేశ్వరరావు, రామాంజనేయులు, హెచ్‌ఎం శ్రీనివాస్, వివిధ పాఠశాలల విద్యార్థులు పాల్గొన్నారు.

పేదల మెరుగైన వైద్యానికి కృషి చేయాలి



తాడేపల్లిగూడెం మండల పరిషత్ సమావేశ మందిరంలో జరిగిన అభినందన సభలో మాట్లాడుతున్న ఏఎంసీ చైర్మన్ సంపత్‌కుమార్

తాడేపల్లిగూడెం రూరల్: పేదల మెరుగైన వైద్యానికి అందరూ కృషి చేయాలని ఏఎంసీ చైర్మన్ ముప్పిడి సంపత్‌కుమార్ అన్నారు. మంగళవారం స్థానిక మండల ప్రజాపరిషత్ సమావేశ మందిరంలో అభినందన సభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఏఎంసీ చైర్మన్ సంపత్‌కుమార్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రజల కోసం సీఎం జగన్‌మోహన్‌రెడ్డి జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం చేపట్టారన్నారు. నియోజకవర్గంలో డిప్యూటీ సీఎం కొట్టు సత్యనారాయణ ప్రత్యేక శ్రద్ధ తీసుకుని ఆధునిక సదుపాయాలతో కూడిన మెడికల్ యూనిట్లతో వైద్య పరీక్షలు నిర్వహిస్తున్నట్టు తెలిపారు. అవసరమైన వారికి వైద్యం, మందులు ఉచితంగా అందిస్తున్నట్టు తెలిపారు. అనంతరం ఏఎంసీ చైర్మన్ సంపత్‌కుమార్‌ను ఎంపీడీవో ఎం.విశ్వనాథ్, ఈవోపీఆర్డీ ఎం.వెంకటేష్, పంచాయతీ కార్యదర్శులు సన్మానించారు. ఈ సమావేశంలో మాధవరం పీహెచ్‌సీ వైద్యాధికారి వీరవెంకటేష్, జిల్లా విజిలెన్స్, మానిటరింగ్ కమిటి సభ్యుడు తెన్నేటి జగజ్జీవన్, వివిధ గ్రామాల కార్యదర్శులు, ఆశా కార్యకర్తలు, ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

70 మందికి ఉచిత గుండె వైద్య పరీక్షలు



పెంటపాడులో ఉచిత గుండె వైద్య శిబిరాన్ని పరిశీలిస్తున్న ఎంపీపీ దాసరి హైమావతి,తదితరులు

పెంటపాడు: జగనన్న ఆరోగ్యసురక్షను స్ఫూర్తిగా తీసుకొని పలు స్వచ్ఛంద సంస్థలు ఉచిత వైద్య పరీక్షలు చేయడం అభినందనీయమని ఎంపీపీ దాసరి హైమావతి పేర్కొన్నారు. పెంటపాడు పాత పోలీస్‌స్టేషన్ వెనుక ఉన్న అంగన్‌వాడీ కేంద్రంలో మంగళవారం ఉచిత గుండె వైద్యశిబిరం నిర్వహించారు. పెంటపాడు గాస్పల్‌యూత్ క్రిష్టియన్ అసెంబ్లీ సంఘ దైవసేవకులు రాజేష్ ఆధ్వర్యంలో ఈశిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ సభ్యులు రెడ్డి సూరిబాబు, ఏఎంసీ డైరెక్టర్ కర్రి వరహాలరెడ్డి, బర్ల జయరాంబాబు, నల్లమిల్లి విజయానందరెడ్డి, తాడేపల్లి ఈశ్వరరావు, బండారు రాంబాబు, ఎంఈవో టీవీ రామకృష్ణ, కిషోర్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సుమారు 70 మందికి డాక్టర్ శ్రీనివాసరావు ఆధ్వర్యంలో వైద్యపరీక్షలు నిర్వహించారు.

నేటి నుంచి ఆర్టీసీ ప్రయాణికులకు గిఫ్ట్ స్కీమ్



వివరాలు వెల్లడిస్తున్న భీమవరం డిపో మేనేజర్ పీఎస్‌వీఎంఎస్ఎన్ మూర్తి

భీమవరం(ప్రకాశం చౌక్): ఆర్టీసీ ప్రయాణికులకు బుధవారం నుంచి గిఫ్ట్ స్కీమ్ ఏర్పాటు చేసినట్లు భీమవరం డిపో మేనేజర్ పీఎస్‌వీ ఎంఎస్ఎన్ మూర్తి తెలిపారు. మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. నాలుగు రూట్లలో గిఫ్ట్ స్కీమ్ ప్రవేశపెడుతున్నట్లు చెప్పారు. భీమవరం నుంచి ఏలూరు, జంగారెడ్డిగూడెం, నరసాపురం (మత్స్యపూరి), తాడేపల్లిగూడెం (గణపవరం) మీదుగా ప్రయాణించే బస్‌లలో ఈ గిఫ్ట్ స్కీమ్ ఉందని, ప్రయాణం అనంతరం టికెట్ వెనుక భాగాన ప్రయాణికుని పేరు, ఊరు, సెల్ నెంబర్ రాసి బస్‌లోని గిఫ్ట్ బాక్స్‌లో వేయాలని సూచించారు. ప్రతినెలా 1, 16 తేదీలలో డ్రా తీసి ముగ్గురు విజేతలకు బహుమతులు ఇస్తామని, ఈ అవకాశాన్ని అందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

కార్మికులకు హెల్త్ కార్డులు మంజూరు చేయాలి

తాడేపల్లిగూడెం (టీఓసీ): ఎలక్ట్రికల్ అండ్ ఎలక్ట్రానిక్స్ కార్మికుల సమస్యలను పరిష్కరించాలని ఐఎఫ్‌టీయూ జిల్లా సహాయ కార్యదర్శి మామిడి దానవర ప్రసాద్ కోరారు. ప్రగతి ఎలక్ట్రికల్ అండ్ ఎలక్ట్రానిక్స్ ఏరియా జనరల్ బాడీ సమావేశం పట్టణంలో మంగళవారం బండి దుర్గా ప్రసాద్ అధ్యక్షతన జరిగింది. దానవర ప్రసాద్ మాట్లాడుతూ ఎలక్ట్రికల్, అండ్ ఎలక్ట్రానిక్స్ వృత్తిదారులు ఆర్థిక ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. హెల్త్ కార్డులు ఇవ్వాలని డిమాండ్ చేశారు.